

తెలుగు సాహిత్య కళా ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్సై రమేశ్‌బాబు

## సాహిత్య కళా ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

దంతాలపల్లి, డిసెంబర్ 13 : శ్రీశ్రీ కళా వేదిక ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాల పోస్టర్‌ను బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రమేశ్‌బాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీశ్రీ కళావేదిక యువజన జిల్లా అధ్యక్షుడు చిర్ర సతీశ్ మాట్లాడుతూ ఈ నెల 16,17న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని బుద్దాల కన్వెన్షన్‌హాల్ నిర్వహించబోయే తెలుగు సాహిత్య కళా ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రకాశ్‌రెడ్డి, నవీన్ పాల్గొన్నారు.

## చదువుతోనే ఉన్నత భవిష్యత్



చిన్నవంగరలో బడిబయట పిల్లలపై సర్వే చేస్తున్న సీఆర్పీ సంతోష్

పెద్దవంగర, డిసెంబర్ 13 : చదువుతోనే ఉన్నత భవిష్యత్ సాధ్యమని ప్రధానోపాధ్యాయుడు పీ ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చిన్నవంగర గ్రామంలో బడిబయట పిల్లలపై చేపడుతున్న సర్వేలో భాగంగా సీఆర్పీ వీ సంతోష్ గ్రామంలో సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో చదువుకోకుండా బడిబయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలన్నారు. చదువుకునే వయస్సులో బడి బయట ఉంటే అన్ని విధాలా నష్టపోవడం జరుగుతుందన్నారు. గ్రామంలో సర్వే చేపట్టి బడి బయట ఉన్న జలగం మహేశ్‌ను చిన్నవంగర ప్రాథమికోన్నత పాఠశాలలో 7వ తరగతిలో, యాసారపు రాజేశ్‌ను పెద్దవంగర ఉన్నత పాఠశాలలో 9వ తరగతిలో చేర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకయ్య, సదయ్య, శ్రీనివాస్, ప్రకాశ్, అంజయ్య పాల్గొన్నారు.



## కోతుల నుంచి రక్షణగా..

వేరుశనగను కోతుల నుంచి కాపాడుకునేందుకు రైతు ఉపాయం ఆలోచించాడు.. మండలంలోని రూప్లాతండా గ్రామ పంచాయతీ పరిధిలోని ఎర్రచక్రతండాకు చెందిన జాటోత్ జోగ్యా రైతు తనకున్న చెలకలో వేరుశనగ సాగు చేశాడు. కోతుల నుంచి పంటను కాపాడుకునేందుకు రోజు చెలక దగ్గర ఉండకుండా పులి బొమ్మ ఏర్పాటు చేసుకున్నాడు. పులి బొమ్మను చూసిన కోతులు చెలుక వైపు రావడం లేదని రైతు సంతోషం వ్యక్తం చేస్తున్నాడు. -నర్సింహులపేట

# అంతర పంటలు.. ఎన్నో లాభాలు

### ఆసక్తి చూపుతున్న రైతులు

నర్సింహులపేట, డిసెంబర్ 13 : అంతర పంటలు సాగు చేసే రైతులు ఎన్నో లాభాలు గడిస్తున్నారు. వానకాలం పత్తి, కంది పంటలు సాగు చేసిన భూముల్లో అం తర్ పంటగా మక్కజొన్న, వేరుశనగ సాగు చేస్తున్నారు. ఈ పంటలు ప్రస్తుతం ఏపుగా పెరిగి చేతికొస్తుండడం, దిగుబడి ఎక్కువగా ఉండడంతో రైతులు ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. నీరు, ఖర్చు, శ్రమ కూడా తక్కువగా ఉండడంతో ఇప్పుడు ఏ గ్రామంలో చూసినా కంది, వేరుశనగ పంటలు ఎక్కువ శాతం కనిపిస్తున్నాయి. మండలాల్లోని ఆయా గ్రామాల్లోని రైతులు అంతర పంటల వైపు రాణి



నర్సింహులపేటలో పత్తిలో అంతర్ పంటగా సాగు చేసిన కంది



నర్సింహులపేటలో సాగు చేస్తున్న పొద్దుతిరుగుడు పంట

స్తున్నారు. వానకాలంలో సాగు చేసిన పత్తి, పెసర పంటలు చేతికొచ్చాయి. ప్రస్తుతం ఆ భూములు ఖాళీగా ఉండకుండా గతంలో పెసర, కంది, పత్తి సాగు చేయడంతో ప్రస్తుతం కంది పంట ఏపుగా పెరిగడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఏ గ్రామంలో చూసినా వేరుశనగ పంట సాగు చేస్తున్నారు. నర్సింహులపేట మండలంలోని వివిధ గ్రామా ల్లో 2900 హెక్టార్ల వేరుశనగ, కందులు 250 హెక్టార్లు, మిరప 1500ల హెక్టార్లు సాగవుతుంది. గతంలో కురిసిన వర్షాలతో పత్తి పంట ఎండిపోతుండడంతో దాన్ని తొలగించి వేరుశనగ, మినుములు, మక్కజొన్న పొద్దు తిరుగుడు, వంటి పంటలు సాగు చేస్తున్నారు. వానకాలంలో వేసిన పత్తికి ధర ఎక్కువగా ఉండడంతో పాటు పెట్టిన పెట్టుబడుల కంటే ఎక్కువ ఆదాయం వస్తుంది. ప్రస్తుతం సాగు చేస్తున్న పంటలకు ఖర్చు అవుతుండడం తో రైతులు యాసంగి పంటలతో అధిక దిగుబడులు వ చ్చి ఆదాయం సమకూరుతుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం యాసంగి సాగు కోసం మినుములు, పెసర, వేరుశనగ విత్తనాలను గత ప్రభుత్వం సబ్సిడీపై అందించింది. దీంతో రైతులు యాసంగి సాగు విస్తీర్ణం పెంచారు.

### కంది సాగులో మెలకువలు పాటించాలి



పూత దశలో ఉన్న కంది పంటకు తేలికపాటి తడి ఒకసారి, కాయ ఏర్పడుతున్న దశలో మరోసారి నీరు అంది స్తే దిగుబడులు పెరుగుతుంది. పచ్చపురుగు నివారణకు ఇండాక్సికార్బ్ (అవాంట్) ఒక మి.లీ లేదా స్పైనోసాడ్(ట్రేసర్) అనే మందు ఒక లీటరు నీటికి మూడు మి.మీ చొప్పున పిచికారీ చేయాలి. ఎండు తెగులు నివారణకు ఆశ, మారుతి, పీఆర్‌జీ-158 వంటి రకాలను సాగు చేసుకోవాలి. వేరుశనగలో పచ్చపురుగు నివారణకు క్లోరిపైరిపాస్ 2.5 ఎంఎల్, క్వినాల్‌పాస్ రెండు మి.మీ, ఎస్సేట్ ఒక గ్రాము లాంటి మందులను ఒక లీటరు నీటిలో కలిపి ఎకరాకు పిచికారీ చేసుకోవాలి. కంది చేను తడిసేటట్లు మందులు స్ప్రే చేయాలి.

- రామకృష్ణ, ఏఈవో

# బ్యాగు ఫిల్లింగ్ వంద శాతం పూర్తి చేయాలి

దంతాలపల్లి, డిసెంబర్ 13 : నర్సరీలో పెండింగ్‌లో ఉన్న బ్యాగు ఫిల్లింగ్ పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలని అడిషనల్ డీఆర్డీవో శాంతకుమారి సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఈజీఎస్ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమవేశంలో ఆమె పాల్గొన్ని మాట్లాడారు. ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా 54 లక్షల 91 వేల మొక్కలు పెంచేందుకు లక్ష్యం ఉండగా, గతేడాదికి సంబంధించిన 17 లక్షల బ్యాగులతో కలుపుకొని మొత్తం 71 లక్షల 91 వేల మొక్కలు పెంచేలా బ్యాగు ఫిల్లింగ్ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 30 లక్షల 81 వేయిల బ్యాగుల్లో ఫిల్లింగ్ పూర్తి అయినట్లు తెలిపారు. వర్షాలకు మట్టి తడిసి కొంత ఆలస్యమైందన్నారు. పెండింగ్ బ్యాగు ఫిల్లింగ్ పనులను నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని ఈజీఎస్ సిబ్బందిని ఆదేశించారు. జులైలో ప్రతి ఇంటికి 6 మొక్కలు, 3 పండ్లు, 3 పూల మొక్కలను పంపిణీ చేసేందుకు మొక్కలను సిద్ధంగా ఉంచాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధి పనులకు రూ.10 వేయిల 524 మంది రోజులు కూలీ పనులకు వస్తున్నట్లు తెలిపారు.



మాట్లాడుతున్న అడిషనల్ డీఆర్డీవో శాంతకుమారి

కూలీల డబ్బులు మూడు రోజుల్లోనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం గ్రీవెన్ సెల్ అధికారి ఆదామ్ మాట్లాడుతూ ఉపాధి హామీలో ఉన్న సమస్యలను తెలిపేందుకు ప్రతి గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ ఫిర్యాదు పెట్టను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎంపీవో అప్సార్ పాషా, సిబ్బంది పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న విష్ణువర్ధన్‌రెడ్డి

## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

తొర్రూరు, డిసెంబర్ 13 : నూతన ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింతల విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని టీపీటీఎఫ్ కార్యాలయంలో సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు సోమారపు ఐలయ్య అధ్యక్షతన నిర్వహించిన డివిజన్ స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నూతన ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, త్వరలో మెగా డీఎస్సీ వేసి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలన్నారు. డిసెంబర్‌లో టీపీటీఎఫ్ డివిజన్ స్థాయి సభ సమావేశం ఏర్పాటు చేయాలని అందుకు తొర్రూరు, పెద్దవంగర, నెల్లికుదురు, దంతాలపల్లి, నర్సింహులపేట మండలాల బాధ్యులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ తొర్రూరు మండల ప్రధాన కార్యదర్శి ఏర్పుల సైదులు, దంతాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, పెద్దవంగర మండలాధ్యక్షుడు సిహెచ్ సతీశ్, సీనియర్ కార్యకర్తలు జీ వెంకట్రాంనర్సయ్య, కొండం జనార్దన్, రవీందర్‌రెడ్డి, రమేశ్, చందా రవీందర్, సంపత్ పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మనెంట్ చేయాలి

తొర్రూరు, డిసెంబర్ 13 : కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మనెంట్ చేసే చర్యలను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి కోరారు. మండల కేంద్రంలోని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ కార్యాలయంలో బుధవారం ఎఫ్‌టీయూ తొర్రూరు ఏరియా కమిటీ సమావేశాన్ని ఉపాధ్యక్షుడు రాయిశెట్టి రాజశేఖర్ అధ్యక్షత నిర్వహించగా, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిమంది కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు చాలీచాలని జీతాలతో అష్ట కష్టాలు పడుతున్నారన్నారు. వారందరినీ పర్మనెంట్ చేయడానికి కావాల్సిన చర్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉపక్రమించాలని కోరారు. ప్రధానంగా మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ, కస్తూర్బా గాంధీ, నాన్ టీచింగ్ సిబ్బంది, మోడల్ స్కూల్స్ హాస్టల్ సిబ్బందితో పాటుగా వివిధ ప్రభుత్వ శాఖలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే పర్మనెంట్ చేయాలని కోరారు.. హమాలి అండ్ మిల్ ఆపరేటర్స్‌కు ఉపాధి భద్రతతో కూడిన చట్టాన్ని తీసుకురావాలన్నారు. కనీస వేతనం అమలయ్యేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. స్కూల్ బస్సు, హైర్ బస్ డ్రైవర్స్, షాప్ వర్కర్స్, ఆటో, మోటార్, ట్రాక్టర్ డ్రైవర్స్ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, భవన నిర్మాణ కారికి కార్మికుల మాదిరిగా ఆయా కుటుంబాలను ఆదుకోవాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఇస్తున్న వివిధ రకాల ప్రోత్సాహక నిధులను రెట్టింపు చేయాలని కోరారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్ ప్రయాణాలతో ఉపాధి కోల్పోతున్న లక్షలాది మంది ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఏర్పా ట్లు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ తొర్రూరు ఏరియా కమిటీ కార్యదర్శి ఎండీ షరీఫ్, కోశాధికారి సేగ్గం వెంకన్న, కార్యవర్గ సభ్యులు బీసు సుధాకర్, గుండాల సోమనర్సయ్య, మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీ రాం పుల్లయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఏర్పుల మహేందర్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పాడియా బీకు, బొమ్మరబోయిన కుమార్, బీసు యాకయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు రవి